ntnews.com

**ప్రజల మాట ప్రగతి బాట**

**ఆసిఫాబాద్ నియోజకవర్గం**






ఆసిఫాబాద్: జన్కాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వాంకిడి: గోయేగాంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సర్పంచ్ సయ్యాద్ అయ్యూబ్



రెబ్బె న: గోలేటిటౌన్‌షిప్‌లో స్కూటి పై వెళ్తున్న వారిని బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న గోలేటి సర్పంచ్ పొటు సుమలత

# ఆదివాసీ బిడ్డను గెలిపించాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్
- గాదిగూడలో విస్తృత ప్రచారం
- గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం
- స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్న ప్రజలు
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే ఆత్రం సక్కు



నార్నూర్ : ఖడోడిలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్

నార్నూర్,నవంబర్18 : బీఆర్ఎస్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఆదివాసీ ముద్దుబిడ్డ కోవలక్ష్మినే గెలిపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్ పేర్కొన్నారు. శనివారం గాదిగూడ మండలం ఖడోడి,మేడిగూడతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సుభిక్షపాలన సాధ్యమవుతుందన్నారు. 70ఏళ్లుగా గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. పదేళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మీరే చూస్తున్నారన్నారు. వామపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే.. కష్టాలు తప్పవని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి 2014లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గాదిగూడ, నార్నూర్ మండలాలకు ఎంతో అభివృద్ధి చేశారన్నా రు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి సమస్యను ముం దుడి పరిష్కారిస్తారన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు మర్సుకోల సరస్వతి, ఎంపీపీ ఆడా చంద్రకళరాజేశ్వర్, వైస్ఎంపీపీ మర్సువనే యో గేశ్, మండలాధ్యక్షుడు పుసం బాదిరావ్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్, సర్పంచ్ మడావి జలంషావ్, నాయకులు ప్రభాకర్, వెంకట్ ముండే, జ్ఞానోబాపుష్కర్, కాంబ్లే ఉదయ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

**● రోజురోజుకూ పెరుగుతున్న బీఆర్ఎస్ జోష్**

ఆసిఫాబాద్,నవంబర్18 : బీఆర్ఎస్‌లో రోజురోజుకూ జోష్ పెరుగుతోంది. గులాబీశ్రేణులు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్, కసబ్‌వాడి ఇతర ప్రాంతల్లో నాయకులు ప్రచా రం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కోవలక్ష్మిని గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే నాయకురాలు కోవలక్ష్మి అని ప్రజలకు వివరించారు. అవినీతి పరుడైన కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి ఆగం కావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిలువేరు వెంకన్న, పార్టీ ఉపాధ్యక్షుడు చిలుకురి రవి, నాయకులు ఇర్ఫాన్, ఖాసీం, సాయిలు, అశ్వక్, యాదగిరి, వసీం,గణేశ్, హాజీ, జయరాజ్ తదితరులు ఉన్నారు.

**● బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

ఆసిఫాబాద్, నవంబర్18: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు నివాసం వద్ద అడ దస్నాపూర్‌కు చెందిన 40 మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజనుల చిరకాల స్వప్నం అయిన పోడుభూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఆదివాసి గిరిజనులను ఎవ్వరూ పట్టించుకోలేదని, కానీ బీఆర్ఎస్ హయాంలో గూడెల్లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇంతే కాకుండా వైద్యం, విద్య పరంగా ఎంతో మెరుగయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ యాదవ్, మండలాధ్యక్షుడు గంధం శ్రీనివాస్, నాయకులు గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

**● రెబ్బెనలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం**

రెబ్బెన, నవంబర్ 18: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మోజార్టీ తో గెలిపించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గోలేటిలోని పోచమ్మ తల్లి ఆలయంలో గోలేటి గ్రామ సర్పంచ్ పొటు సుమలత ఆధ్వర్యంలో బీఆర్ఎస్

ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి భారీ మోజార్టీతో గెలుపొందాలని మహిళ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న పథకాలు, మ్యానిఫెస్టోలోని పథకాల గురించి అవగాహన కల్పిస్తూ బీఆర్ఎస్ ను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**● బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి**

సిర్పూర్(యు) నవంబరు 18 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండలాధక్షుడు,సిర్పూర్(యు) ఉప సర్పంచ్ ఎండీ హమీద్‌ఖాన్ అన్నారు. శనివారం జైనూర్ మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదరావ్, సిర్పూర్(యు) జడ్పీటీసీ కోవ అరుణ ఆధ్వర్యంలో ఆయన బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ మండలాధక్షుడిగా, పది సంఉపసర్పంచ్ గా చేసి, 4 సంవత్సరాలుగా నాలుగు మండలాల బ్లాక్ అధ్యక్షుడిగా పని చేసినా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండి తమకు కాంగ్రెస్‌లో ఏ గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంతోనే అన్ని రంగాల అభివృద్ధితో పాటు అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్రం జాలింషా, జైనూర్ సర్పంచ్‌లు మడావి భీంరావ్, ఉయ్క రమ్మఖాంత్, ఎంపీటీసీ కుమ్ర భగ్వంత్‌రావ్, జైనూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్‌ఖాన్ లాల, కమలాకర్,సింగిల్ విండో చైర్మన్ కొడప హన్ను పట్టేల్ తదితరులు ఉన్నారు.

**● అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి.**

తిర్యాణి, నవంబర్ 18: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని మరో సారి గెలిపించి ఆశీర్వదించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ ఓటర్లను కోరారు. మండలంలోని చింతపల్లి, కొలాంగూడ, నాయకపుగూడ తదితర గ్రామాల్లో ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, ఆత్రం యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం వినోద్‌తో కలిసి ప్రభుత్వ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కోవ లక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆసిఫాబాద్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రతీ కుటుంబం ఏదో ఒక రూపంలో ప్రభుత్వ సాయం అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని వివరించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. స్వరాష్ట్రంలో గ్రామాలు ఎంతో అభివృద్ధిని సాధించాయన్నారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే,సంక్షేమ పథకాలు ఇంటింటా అందాలంటే కారు గుర్తుకు ఓటేసి కోవలక్ష్మిని గెలిపించాలని కోరారు.

**● వాంకిడి మండలంలో..**

వాంకిడి,నవంబర్ 18: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అలాగే మండలంలోని గోయేగాంలో సర్పంచ్ సయ్యాద్ అయ్యూబ్ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ శ్రేణులతో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ప్రజలు ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కోవలక్ష్మిను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సయ్యాద్ ఇమామ్, కొండా.రవి, కృష్ణా, అశోక్, వసంత్‌రావు, ఈర్షద్, జావిద్, అష్ ఫాక్, నజిల్, శంకర్, మహేందర్, లింగు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

**● బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**


మండలకేంద్రంతో పాటు సాలెగూడ గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన సుమారు 50 మందికిపైగా యువ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మండ్ల జగదీశ్ వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యే బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్,పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీని వాస్,వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్,సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు కుర్సెంగ బాదిరావు,రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొమ్మగోని శంకర్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శామనపల్లి బ్రహ్మం, ముత్యం రాజయ్య, కాసం రాజయ్య, శంకరయ్య, గిన్నేధరి, చింతపల్లి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**● లింగాపూర్ మండలంలో..**

లింగాపూర్, నవంబర్ 18 : మండలంలోని నడ్డంగుడా, కంచన్‌పల్లి, మోతిపటార్, గుంనూర్ తదితర గ్రామాల్లో అన్ని వర్గాల అభ్యు న్నతి, సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన మ్యానిఫెస్టోని ఇంటింటా వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మిని గెలిపించాలని కోరుతూ శనివారం గడపగడపకు బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అడె సవిత, వైస్ ఎంపీపీ అడె ఆత్మారాం మాట్లా డుతూ, బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి సాధించాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవ లక్ష్మికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో జడ్పీటీసీ రక్కాబాయి, మామిడిపల్లి, పిక్లతాండ, కొత్తపల్లి, కంచన్‌పల్లి, మోతిపటార్, గుంనూర్ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



తిర్యాణి: బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మండ్ల జగదీశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు



లింగాపూర్: నడ్డంగూడలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన ఎండీ హమీద్‌ఖాన్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదరావ్, జడ్పీటీసీ అరుణ